



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం,
జనవరి 6, 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-

# చివరి ప్రసంగమంటూ బీఆర్ఎస్‌పై బాంబ్ పేల్చిన కవిత

**శాసనమండలిలో ఇదే తన చివరి ప్రసంగం అంటూ మాట్లాడిన ఎమ్మెల్సీ కవిత సంచలన కామెంట్స్**

**ఒక వ్యక్తిగా బయటకు వెళ్తున్నానని,బలమైన శక్తిగా మళ్లీ చట్ట సభల్లోకి వస్తానంటూ కవిత శపథం**

**తన రాజీనామాను ఆమోదించాలంటూ మండలి ఛైర్మన్‌కు కవిత విజ్ఞప్తి**




: తెలంగాణ శాసనమండలి సమావేశాలకు కవిత హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రసంగించిన ఆమె.. ఇదే తన చివరి ప్రసంగం అంటూ కన్నీరు పెట్టుకున్నారు. ఇదే సమయంలో తన రాజకీయ భవిష్యత్‌పై, తాను ఎదుర్కొన్న పరిస్థితులపై, బీఆర్ఎస్ పార్టీపై హాట్ కామెంట్స్ చేశారు.బీఆర్ఎస్ పార్టీపై ఊహించని రీతిలో విరుచుకుపడ్డారు కవిత. తన కింద నాయకులు చేస్తోన్న దురాగతాలను కేసీఆర్ గమనించడం లేదన్నారు. టీఆర్ఎస్ పేరును బీఆర్ఎస్‌గా మార్చటాన్ని తాను అంగీకరించలేదన్నారు కవిత. తెలంగాణలో ఏం సాధించిందని.. బీఆర్ఎస్ జాతీయ రాజకీయాలకు వెళ్లిందంటూ తీవ్ర వ్యాఖ్యలతో విరుచుకుపడ్డారు కవిత. బీజేపీ తనను జైలుకు పంపితే.. బీఆర్ఎస్ నాయకులు తనకు అండగా నిలవలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒంటరిగా మూడేళ్లు ఈడీతో తాను పోరాటం చేశానన్నారు.పార్టీ అధినేత కేసీఆర్‌ను విమర్శిస్తే పెద్ద నాయకులు ఎందుకు మాట్లాడటం లేదంటూ కవిత సూటిగా ప్రశ్నించారు. కేసీఆర్‌ను కాపాడుకోలేని పార్టీ ఉంటే ఎంత? పోతే ఎంత? అని అన్నారు. హరీష్ రావు అవినీతి పరుడంటూ కవిత ఉద్ఘాటించారు. బీఆర్ఎస్ పార్టీ రాజ్యాంగం పెద్ద జోక్ అని సెటైర్లు వేశారు. పార్టీ నడిపే పద్ధతి ఇది కాదని.. నైతికత లేని పార్టీ బీఆర్ఎస్ అంటూ శాసనమండలి సాక్షిగా దుమ్మెత్తిపోశారు. కనీసం సంజాయిషీ కూడా అడగకుండా తనను సస్పెండ్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు కవిత. ఃనా ఇద్దరి కొడుకుల మీద ఒట్టు వేసి చెప్తోన్న.. బీఆర్ఎస్‌తో నాది ఆస్తుల పంచాయితీ కాదు.. ఆత్మగౌరవ పంచాయితీః అని కవిత స్పష్టం చేశారు.

**కవిత ఇంకా ఏమన్నారంటే..**

ఃప్రశ్నిస్తే.. బీఆర్ఎస్ పార్టీలోని కొందరు నాపై కక్ష కట్టారు. బీఆర్ఎస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం లేదు. పదవుల కోసం బీఆర్ఎస్ పార్టీలోకి పోలేదు. పార్టీలో.. ప్రభుత్వంలో అవినీతిని ప్రశ్నించాను. సిద్దిపేట, సిరిసిల్లలో కట్టిన కలెక్టరేట్లు ఒక్క వర్షానికే మునిగిపోయాయి. ఉద్యమకారులకు ఆర్థికసాయం చేద్దామంటే నా మాట వినలేదు. ఇసుక దందాల కోసమే నేరెళ్ళ దురాగతం జరిగింది. తెలంగాణ వచ్చాక కూడా బోధన్ షుగర్ ఫ్యాక్టరీ తెరవకపోవటం అవమానకరం. సొంత సంస్థ జాగృతి ద్వారా తెలంగాణ ఉద్యమంలో పనిచేసి గుర్తింపు సంపాదించుకున్నాను. బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్‌లో విలీనం కావాల్సిన పరిస్థితి ఉంది. ఉద్యమకారులు మాటలు కేసీఆర్‌కు చేరనివ్వటం లేదు. నిజామాబాద్ ఎంపీ టికెట్ కోసం బీఆర్ఎస్‌ను అడుక్కోలేదు. ఉద్యమంలో పార్టీలకు అతీతంగా కష్టపడ్డాను. తెలంగాణ జాగృతి సంస్థతో రాజకీయాల్లోకి వచ్చాను. బతుకమ్మ పండుగను ముందుకు తీస్కుళ్ళాను. సెప్టెంబర్ 3న ఛైర్మన్ ఫార్మాట్‌లో రాజీనామా చేశాను. నీళ్ళ విషంలో గత పాలకులు చేసిన తప్పుః అంటూ సంచలన కామెంట్స్ చేశారు కవిత.

# జల వివాదాలను సామరస్యంతో పరిష్కరించుకుందాం

**: ఏపీ సీఎం చంద్రబాబు**



**తెలుగు రాష్ట్రాల మధ్య సహకారం అవసరమన్న చంద్రబాబు**

**కృష్ణా-గోదావరి నదుల అనుసంధానం చేసి తీరతామని స్పష్టీకరణ**

**తెలంగాణ సుప్రీంకోర్టుకు ద వెళ్లినవేళ సీఎం కీలక వ్యాఖ్యలు**

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య ఉన్న నదీ జలాల పంపకాల వివాదాలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకుందామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సహకారం అవసరమని, ఐక్యంగా ఉంటేనే దేశంలో అగ్రస్థానానికి చేరుకోగలమని ఆయన అన్నారు. సోమవారం గుంటూరులో జరిగిన మూడో ప్రపంచ తెలుగు మహాసభల్లో ఆయన ప్రసంగించారు. పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టును ఆపాలంటూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించిన నేపథ్యంలో చంద్రబాబు వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ప్రతి ఏటా 3,000 టీఎంసీల గోదావరి జలాలు సముద్రంలో వృథాగా కలుస్తున్నాయని,

(మిగతా 2వ పేజీలో)

# సామరస్యంగా పరిష్కరించుకోండి

**ఏపీ-తెలంగాణ మధ్య గోదావరి జలాల వివాదంపై సుప్రీంకోర్టు హితవు**

**న్యాయపోరాటాలకన్నా పరస్పర చర్చలే శ్రేయస్కరమన్న ధర్మాసనం**

**మధ్యవర్తిత్వం సహా మూడు ప్రత్యామ్నాయ మార్గాల ప్రతిపాదన**

**పోలవరంఉనల్లమల సాగర్‌పై తెలంగాణ గట్టిపట్టు**

**అనుమతులు లేకుండా ముందుకెళ్లిందంటూ ఆరోపణలు**

**భవిష్యత్తులో ప్రాజెక్టు ఆగితే ప్రజాధనం వృథ : సీజేఐ వ్యాఖ్య**

**తదుపరి విచారణ ఈ నెల 12కి వాయిదా**



న్యూఢిల్లీ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య గోదావరి నదీజలాల పంపిణీ విషయంలో తలెత్తిన వివాదం మరోసారి జాతీయ స్థాయిలో చర్చకు దారితీసింది. ఈ అంశాన్ని న్యాయస్థానాల మెట్లెక్కిస్తూ సంవత్సరాల పాటు లాగడం కంటే పరస్పర అవగాహనతో, చర్చల ద్వారా పరిష్కరించుకోవడమే ఉత్తమమని సుప్రీంకోర్టు స్పష్టంగా సూచించింది. ఇరు రాష్ట్రాల మధ్య నెలకొన్న ఈ సున్నితమైన వివాదంపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం విస్తృతంగా విచారణ జరిపి, సమస్యకు శాంతియుత ముగింపు సాధించే దిశగా మార్గదర్శక వ్యాఖ్యలు చేసింది. పోలవరం ప్రాజెక్టుతో అనుసంధానంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన 'పోలవరంఉనల్లమల సాగర్ణ ఎత్తిపోతల పథకం నిబంధనలకు విరుద్ధమని తెలంగాణ ప్రభుత్వం ఆరోపిస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. గోదావరి ట్రిబ్యునల్ నిర్ణయాల ప్రకారం తమకు కేటాయించిన జలాలపై ఈ ప్రాజెక్టు ప్రభావం చూపుతుందని, వరద జలాల పేరుతో తమ వాటా నీటిని మళ్లించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలంగాణ వాదించింది. ఈ మేరకు తక్షణమే జోక్యం చేసుకుని ప్రాజెక్టు సంబంధిత ప్రక్రియలను నిలిపివేయాలని కోర్టును కోరింది. తెలంగాణ తరఫున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాదులు, కేంద్ర జల సంఘం నుంచి అవసరమైన అనుమతులు పొందకుండానే ఏపీ ప్రభుత్వం ముందడుగు వేసిందని పేర్కొన్నారు. సమగ్ర ప్రాజెక్టు నివేదిక ఆమోదం పొందకముందే టెండర్ల ప్రక్రియ చేపట్టడం ద్వారా నిబంధనలను ఉల్లంఘించిందని ఆరోపించారు. ఇలాంటి చర్యలు కొనసాగితే రాష్ట్రానికి కేటాయించిన గోదావరి జలాలపై తీవ్రమైన ప్రభావం పడుతుందని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. దీనికి ప్రతిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తమ వాదనను బలంగా వినిపించింది. ప్రస్తుతం ప్రాజెక్టు నిర్మాణ దశకు చేరుకోలేదని, కేవలం ప్రీఉఫీజిబిలిటీ నివేదికలు, డీపీఆర్ తయారీ కోసం సర్వేలు, ప్రణాళికా చర్యలు మాత్రమే కొనసాగుతున్నాయని స్పష్టం చేసింది. గోదావరి నుంచి సముద్రంలో వృథగా కలిసిపోతున్న నీటిని కరువు ప్రాంతాలకు తరలించాలన్నదే తమ ఉద్దేశమని, ఇది పూర్తిగా రాష్ట్ర అంతర్గత అవసరాల కోసం చేపడుతున్న చర్య అని ఏపీ తరఫు న్యాయవాదులు వివరించారు. వాదనలు సాగుతున్న

(మిగతా 2వ పేజీలో)



**సమాజ మార్పుకు దారిచూపిన**

# పూలే దంపతులు

**నేటి యువతకు మార్గదర్శకంగా నిలిచే జీవిత గాథ: సీఎం రేవంత్**

**కుల సంకెళ్లను విరిచిన పోరాటానికి తెరపై ప్రతిరూపం**

**మహిళా విద్య కోసం త్యాగాలను చూపించిన చిత్రం**

**మంత్రివర్గ సభ్యులతో కలిసి సినిమా వీక్షంచిన సీఎం**

**సామాన్య ప్రయాణం.. ఆర్టీసీ బస్సులో థియేటర్‌కు వెళ్లిన నేతలు**

హైదరాబాద్, జనవరి 5 : సామాజిక చైతన్యాన్ని పెంపొందించే కథలతో తెరకెక్కే చిత్రాలు యువతలో ఆలోచనా విధానాన్ని మార్చగలవని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. సామాజిక సంస్కరణల కోసం జీవితాంతం పోరాడిన మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రీబాయి పూలే జీవిత కథ ఆధారంగా రూపొందిన 'పూలే' చిత్రాన్ని సీఎం తన మంత్రివర్గ సహచరులు, శాసనసభ్యులు, మండలి సభ్యులతో కలిసి సోమవారం వీక్షంచారు. సినిమా అనంతరం మాట్లాడిన ముఖ్యమంత్రి, కుల వివక్షను ప్రశ్నిస్తూ పూలే దంపతులు సాగించిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు. మహిళలకు విద్య అందించాలనే సంకల్పంతో వారు ఎదుర్కొన్న అవమానాలు, అడ్డంకులు ఈ చిత్రంలో స్పష్టంగా ప్రతిబింబించాయని చెప్పారు. సమాజంలో మార్పు తీసుకురావాలంటే ఎంతటి ధైర్యం, నిబద్ధత అవసరమో ఈ సినిమా చాటి చెప్పిందని పేర్కొన్నారు. ఇటువంటి కథలు నేటి తరానికి ఆలోచనాత్మక శక్తిని అందిస్తాయని సీఎం అభిప్రాయపడ్డారు. శాసనసభ సమావేశాలు ముగిసిన తర్వాత ముఖ్యమంత్రి తన సహచర మంత్రులతో కలిసి సాధారణ ప్రయాణికుడిలా

(మిగతా 2వ పేజీలో)

# పచ్చని భూమిలో అగ్నికణాలు

**కోనసీమలో మరోసారి చెలరేగిన భూగర్భ అగ్నిప్రమాదం**

**వంద అడుగుల ఎత్తుకు ఎగసిన జ్వాలలు, దద్దరిల్లిన గ్రామాలు**

**డ్రిల్లింగ్ రిగ్ వద్ద అకస్మాత్తుగా వెలువడిన వాయు విస్ఫోటనం**

**భయంతో ఇళ్లను వదిలి పారిపోయిన ప్రజలు**

**కొబ్బరి తోటలు, సాగు భూములు కాలి భస్మం**

**జనావాసాలకు దూరంగా ఉండటంతో తప్పిన ప్రాణనష్టం**

**రెండు గ్రామాల ప్రజలను తరలించిన అధికారులు**

**బావిని పూర్తిగా మూసివేసే అవకాశంపై ఓఎన్జీసీ సంకేతాలు**



మలికిపురం : పచ్చదనానికి పెట్టిందిపేరు అయిన కోనసీమ మరోసారి ఉలిక్కిపడింది. భూగర్భంలో దాగి ఉన్న అగ్ని ఒక్కసారిగా బయటకు ఉప్పొంగి, ప్రశాంతంగా ఉన్న గ్రామీణ జీవనాన్ని భయానక దృశ్యంగా మార్చింది. చమురు, సహజవాయు అన్వేషణలో భాగంగా జరుగుతున్న డ్రిల్లింగ్ సమయంలో అకస్మాత్తుగా గ్యాస్ లీక్ కావడంతో ఒక్కసారిగా భారీ మంటలు ఎగిసిపడ్డాయి. అధిక పీడనంతో వెలువడిన వాయువు కారణంగా జ్వాలలు వంద అడుగుల ఎత్తుకు చేరి, చుట్టుపక్కల ప్రాంతాలను దహనం చేశాయి. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని మలికిపురం మండలం పరిధిలో ఉన్న ఇరుసుమండ సమీపంలోని 'మోరి ఫీల్డ్ఉ5' ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. సోమవారం మధ్యాహ్నం మొదలైన ఈ విస్ఫోటనం తీవ్రత క్రమంగా పెరిగింది. మొదట స్వల్పంగా వాయువు బయటకు రావడంతో ఆందోళన మొదలైనా, అరగంట వ్యవధిలోనే పెద్ద శబ్దంతో మంటలు విస్తరించాయి. దాదాపు 25 మీటర్ల పరిధిలో అగ్నికీలలు విరుచుకుపడి, ఆ ప్రాంతాన్ని దగ్ధం చేశాయి. గతంలో పాశర్లపూడి ప్రాంతంలో జరిగిన బ్లోఅవుట్‌ను ఈ దృశ్యాలు మళ్లీ గుర్తు చేశాయి. ఘటన చోటుచేసుకున్న వెంటనే సమీప గ్రామాల ప్రజల్లో తీవ్ర భయాందోళన నెలకొంది. ఇళ్లకు తాళాలు వేసి, పిల్లలుఉపెద్దలతో కలిసి ప్రాణాలు దక్కించుకునేందుకు పరుగులు తీశారు. పశువులను కూడా వదిలేసి

(మిగతా 2వ పేజీలో)

# వెనిజులాపై అమెరికా దురాక్రమణలను ఆపాలి

## మిర్యాలగూడలో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన



మిర్యాలగూడ జనవరి 5:-( వార్త మిర్రర్) : వెనిజులాపై అమెరికా చేస్తున్న దురాక్రమణను ఆపాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి డిమాండ్ చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం సాగర్ రోడ్డులోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నల్లజెండాలతో నిరసన తెలిపారు. అమెరికాకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెనిజుల దేశంలో అధికార మార్పు తెచ్చేందుకు ఆ దేశ అధ్యక్షులు మధురో ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు అమెరికా ప్రభుత్వం కుటిలంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. ప్రపంచ శాంతి కాముకుడినని గొప్పలు జరుపుకుంటున్న డోనాల్డ్ ట్రంప్ పక్క దేశాలపై బాంబు దాడులకు పాల్పడడం, యుద్ధాలు చేయడం సిగ్గుచేటన్నారు. అమెరికా సామ్రాజ్యవాదం దురాక్రమణలను దేశ పౌరులు ఖండించాలని పిలుపునిచ్చారు. వెనిజులలో ఉన్న చమురును తమ ఆధీనంలోకి తీసుకోవాలని ట్రంపు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. వెనిజుల చుట్టూ తన సైనిక, నావిక దళాలను అమెరికా మోహరించిందని ఆందోళన వ్యక్తం చేశారు. పశ్చిమార్థగోళంలోని దేశాలను అమెరికా నియంత్రణలోకి తెచ్చుకోవాలని ట్రంప్ ఉన్నారని విమర్శించారు. పొరుగు దేశాల అంతర్గత వ్యవహారాలలో జోక్యం చేసుకోవడం ఏమిటని ప్రశ్నించారు. వెనిజులా నికరాగువ, క్యూబా దేశాలకు వ్యతిరేకంగా అమెరికా దాడులకు ప్రయత్నిస్తుందని చెప్పారు. అమెరికా దురాక్రమణను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాగిరెడ్డి మంగారెడ్డి, సిఐటియు జిల్లా నాయకులు బిఎం.నాయుడు, మంద రాజు, విపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోడిరెక్క మల్లయ్య, బిల్డింగ్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పాషా, గోవర్ధన్రెడ్డి, నజీర్ పాల్గొన్నారు

# మియాపూర్‌లో బైక్ దొంగల గ్యాంగ్ అరెస్ట్



మియాపూర్ వార్త మిర్రర్ : మియాపూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది విశేష కృషితో సైబరాబాద్ కమిషనరేట్, సంగారెడ్డి జిల్లాలో పలు ప్రాంతాల్లో హైఎండ్ మోటార్ సైకిళ్ల దొంగతనాలకు పాల్పడిన ఆటోమొబైల్ దొంగల గ్యాంగ్‌ను పట్టుకున్నారు. మియాపూర్ పరిధిలో ఇంటి ముందు పార్క్ చేసిన కేటీఎం డ్యూక్ బైక్ దొంగతనంపై ఫిర్యాదు అందడంతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు నలం దుర్గా శ్రీనివాస్ సాయి కిరణ్, గొట్టపు లీలా సాయి, పురంశెట్టి విజయ శివ సాయి ప్రసాద్‌లను అరెస్టు చేయగా, గెడ్డం ప్రవీణ్ పరారీలో ఉన్నాడు. నిందితులు రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లాలకు చెందిన సన్నిహిత మిత్రులుగా గుర్తించారు. సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో రాత్రి వేళల్లో కేపిహెచ్‌బీ, అమీన్‌పూర్, చందనగర్, గచ్చిబౌలి, మియాపూర్, ఆర్‌సీ పురం ప్రాంతాల్లో ఇళ్ల ముందు, అపార్ట్‌మెంట్లు, దుకాణాల వద్ద పార్క్ చేసిన హైఎండ్ బైకులను తాళాలు విరగదీసి దొంగతనాలు చేశారు. గుర్తింపు తప్పించుకునేందుకు ఇంజిన్, ఛాసిస్ నంబర్లు మార్చినట్లు దర్యాప్తులో తేలింది. వారి వద్ద నుంచి 21 మోటార్ సైకిళ్లు, టూల్ కిట్, లెటర్స్ సెట్ స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును విజయవంతంగా ఛేదించిన మియాపూర్ క్రైమ్ స్టాఫ్‌ను పోలీసు అధికారులు అభినందించారు. ప్రజలు ద్విచక్ర వాహనాల భద్రతపై అప్రమత్తంగా ఉండాలని, సీసీటీవీలు ఏర్పాటు చేయాలని, అనుమానాస్పద కదలికలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

# అమెరికాలో హత్యకు గురైన నిఖిత కుటుంబానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు, మాజీ మేయర్ బండ కార్తీక రెడ్డి పరామర్శ



సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 5: అమెరికాలోని మేరీల్యాండ్ రాష్ట్రంలో అపార్ట్‌మెంట్‌లో దారుణంగా హత్యకు గురైన భారతీయ యువతి గోడిశాల నిఖిత కుటుంబ సభ్యులను బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు, మాజీ మేయర్ బండ కార్తిక రెడ్డి తో కలిసి తార్నాకలోని వారి స్వగృహంలో పరామర్శించారు. ఈ సందర్భంగా నిఖిత తల్లిదండ్రులు, బంధువులను ఓదార్చి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎన్. రాంచందర్ రావు మీడియాతో మాట్లాడుతూ ఉన్నత చదువుల కోసం అమెరికాకు వెళ్లిన నిఖిత అక్కడ దారుణ హత్యకు గురవడం అత్యంత విషాదకరమని అన్నారు. హైదరాబాద్‌లో నివసించే మధ్యతరగతి కుటుంబానికి చెందిన నిఖిత మరణం వారి కుటుంబాన్ని తీవ్రంగా కలచివేసిందని పేర్కొన్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం నిఖిత తన స్నేహితుడికి కొంత డబ్బు అప్పుగా ఇచ్చిందని, ఆ డబ్బులు తిరిగి అడిగినందుకు కోపంతో ఆమెను హత్య చేసి, అదే అపార్ట్‌మెంట్‌లో మృతదేహాన్ని దాచిపెట్టినట్లు తెలుస్తోందని తెలిపారు. ఈ హత్యకు పాల్పడిన నిందితుడిని వెంటనే అరెస్ట్ చేయాలని సంబంధిత అధికారులు, పోలీసులతో మాట్లాడినట్లు తెలిపారు. నిఖిత హత్య ఘటనపై పూర్తిస్థాయి దర్యాప్తు జరిపి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. హత్యకు గురైన నిఖిత కుటుంబ సభ్యులకు తన తరఫున, బీజేపీ పార్టీ తరఫున ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నట్లు ఎన్. రాంచందర్ రావు తెలిపారు. ఇదే విషయమై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఢిల్లీలో భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ గారితో చర్చించారని, నిఖిత భౌతికకాయాన్ని స్వదేశానికి తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కందాడి నాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధికి నా వంతు సహకారం

## చెర్కుపల్లి సర్పంచ్ మీసాల రామచంద్రయ్య



డిండి (గుండ్లపల్లి) జనవరి 05 వార్త మిర్రర్::: గుండ్లపల్లి మండల పరిధిలోని చెరుకుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను (జెడ్పిహెచ్ఎస్) స్థానిక సర్పంచ్ రామచంద్రయ్య మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలోని వసతులు, విద్యాబోధన తీరును పరిశీలించారు. గ్రామంలోని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందాలని, విద్యాభివృద్ధికి తన వంతు పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని సర్పంచ్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, వారి అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. పాఠశాలలో ప్రస్తుతం ఉన్న విద్యార్థుల సంఖ్య, ఉపాధ్యాయుల వివరాలు ఇతర మౌలిక సదుపాయాల గురించి ఇంచార్జ్ హెడ్మాస్టర్ ను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల సందర్శనకు విచ్చేసిన సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ లను పాఠశాల ఇంచార్జ్ హెడ్మాస్టర్ భూక్య నాగేశ్వరరావు, ఉపాధ్యాయ బృందం లింగయ్య, లక్ష్మ, సర్దార్ సింగ్ రాథోడ్, వింజమూరి శ్రీనయ్య, శోభన్ బాబు, వాసవి, పుష్పలత, ఎం. ఏ రవూఫ్, వావిళ్ళ శ్రీనివాస్ ఘనంగా స్వాగతించారు. అనంతరం వారిని శాలువాతో సత్కరించి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ ప్రతినిధులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# క్రీ,శే కాసుల అంజయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన బిజెపి నాయకులు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కాసుల అంజయ్య మృతి చెందడంతో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించి, వారి కుటుంబానికి 10.000/వేల రూపాయల ఆర్థిక సహాయం అందించిన, బిజెపి నాయకులు, ఆర్థిక సహాయం అందజేసిన వారిలో చేరిగూడెం గ్రామ శాఖ బిజెపి అధ్యక్షులు తిరుమలరెడ్డి, సుధాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నాగరాజు, రవి, విజయ్, కిషన్, లింగారెడ్డి తదితరులు ఆర్థిక సహాయం అందజేసిన వారిలో ఉన్నారు

# దేవరకొండ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులుగా కొర్ర రామ్ సింగ్ నాయక్





దేవరకొండ జనవరి 05 వార్త మిర్రర్ : దేవరకొండ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా మైనంపల్లి సర్పంచ్ కొర్ర రామ్ సింగ్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులుగా చాట్ల రమాదేవి రాములు, చలమల విజయ్ గౌడ్ లు గౌరవ అధ్యక్షులుగా నాగవరం వెంకటేశ్వరరావు, కోశాధికారిగా వడిత్య జగన్ నాయక్ ప్రధాన కార్యదర్శిగా ముదిగొండ శ్యామలయ్య సహాయ కార్యదర్శి నేనావత్ కవిత లచ్చిరాం నాయక్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రామ్ సింగ్ మాట్లాడుతూ నా ఎన్నికలు సహకరించిన సర్పంచులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రంలోనే దేవరకొండ మండలంలోని గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని సర్పంచులు గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని సర్పంచులకు అన్ని విధాల సహకరిస్తూ వారి సమస్యలపై ఎప్పటికప్పుడు సమన్వయంగా ఉంటానని వారన్నారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులపై గ్రామాలలో మరిన్ని బరుబాయితులు పెరిగాయని తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ఆశీర్వాదంతో గ్రామాల అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఆయా గ్రామాల సర్పంచులు తదితరులు ఉన్నారు.




## కుల గణన సర్వే, పంచాయతీ ఎన్నికల విధులను నిర్వహించాం ::: భత్యం ఇవ్వాలని వినతి పత్రం

మిర్యాలగూడ, జనవరి 5:- (వార్త మిర్రర్) : గ్రామపంచాయతీ ఎన్నికల విధులు నిర్వహించామని భత్యం చెల్లించాలని కోరుతూ బూత్ లెవెల్ ఆఫీసర్లయిన అంగన్వాడీ టీచర్లు కోరారు. సబ్ కలెక్టరేట్ లో ఎస్ఐఆర్ పనులు చేస్తున్న వారు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ కు సోమవారం సాయంత్రం వినతిపత్రం సమర్పించిన మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా డిసెంబర్ 12 నుండి 14 వరకు ఆయా గ్రామాల్లో పోల్ చిట్లు పంపిణి, ఎన్నికల తదితర విధులు నిర్వహించామని వారన్నారు. 2024లో కుల గణన సర్వే నిర్వహించామని వాటికీ పారితోషికం ఇవ్వలేదని వారన్నారు. చేసిన విధులకు వెంటనే ఇప్పించేలా అధికారులను ఆదేశించాలని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కోరనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బొందు పార్వతి, కార్యవర్గ సభ్యులు ఇంద్రపల్లి సైదమ్మ, టీచర్లు నాగమణి, రాణి, ప్రమీల, పద్మ పాల్గొన్నారు.



## తార్నాక లో ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ నమోదు కార్యక్రమం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 5...సికింద్రాబాద్ శాసనసభ నియోజకవర్గంలోని తార్నాక లో ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవం సందర్భంగా క్రీడల్లో పాల్గొనదలచిన యువతీ, యువకుల నమోదు కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, మాజీ మేయర్ బండ కార్తీక రెడ్డి నమోదు కార్యక్రమాన్ని సోమవారం పర్యవేక్షంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు అంటే గెలుపు ఓటమి మాత్రమే కాదు. క్రీడలు మనకు ఐక్యత, పరస్పర గౌరవం అన్నారు. క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక బలాన్ని కూడా పెంచుతాయిన్నారు. గ్రామీణ, పట్టణ యువలో క్రీడలపై ఆసక్తి పెంచడం, ఆరోగ్యవంతమైన జీవనశైలికి ప్రోత్సహించడం డ్రగ్స్, చెడు అలవాట్ల నుంచి యువతను దూరంగా ఉంచడం సంసద్ ఖేల్ య్నొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, మాజీ మేయర్ బండ కార్తీక రెడ్డి చంద్రారెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు బండ చంద్రారెడ్డి, తార్నాక డివిజన్ అధ్యక్షులు ఉపేందర్ యాదవ్, సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, వేణు యాదవ్, పోచయ్య యాదవ్, బిక్షపతి యాదవ్, సుబ్బారావు, ఆకుల శ్రీనివాస్, వీరన్న,జిల్లా మహిళా మోర్చ అధ్యక్ష అధ్యక్షురాలు అనిత, శ్రీనివాస చారి, సాయి, రాజేష్, రామకృష్ణ, గోవర్ధన్, సతీష్ రెడ్డి, గణేష్, ప్రవీణ్ గౌడ్, శ్రీదేవి, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## జీహెచ్ఎంసీ కమిషనర్‌ను కలిసిన నగర డిప్యూటీ మేయర్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 5 : గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్‌లో కమిషనర్ శ్రీ ఆర్.వి. కర్ణన్ ను మర్యాదపూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నగర అభివృద్ధి, ప్రజాసౌకర్యాల మెరుగుదల, పారిశుద్ధ్య నిర్వహణ, రోడ్ల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ పటిష్ఠత వంటి అంశాలపై ఇరువురు సానుకూలంగా చర్చించారు. నగరాన్ని మరింత శుభ్రంగా, సురక్షతంగా, సౌకర్యవంతంగా తీర్చిదిద్దేందుకు జీహెచ్ఎంసీ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని డిప్యూటీ మేయర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. కమిషనర్ ఆర్.వి. కర్ణన్ నూతన సంవత్సరంలో ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా జీహెచ్ఎంసీ ముందుకు సాగుతుందని తెలిపారు.



## డిప్యూటీ మేయర్‌కు ఉస్మానియా యూనివర్సిటీ ముస్లిం ఖబ్రస్తాన్ కమిటీ వినతి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 05: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని పీ అండ్ టీ కాలనీలో ఉన్న ముస్లిం ఖబ్రస్తాన్‌కు సంబంధించిన సమస్యలపై ఉస్మానియా యూనివర్సిటీ ముస్లిం ఖబ్రస్తాన్ కమిటీ సభ్యులు డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డిని ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. జనవరి 16, 2026న జరగనున్న పవిత్ర షబే మెరాజ్ సందర్భంగా ఖబ్రస్తాన్‌లో మౌలిక సదుపాయాలను తక్షణమే మెరుగుపరచాలని కమిటీ కోరింది. ఈ సందర్భంగా ఖబ్రస్తాన్‌లో లైటింగ్ ఏర్పాటు, అడవి పెరిగిన మొక్కలు తొలగింపు, చెట్ల కొమ్మల కత్తిరింపు, పారిశుద్ధ్య పనులు, రంగుల పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. అలాగే 40 స్ట్రీట్ లైట్లు, మూడు సెంటర్ పోల్‌లపై హాలోజన్ లైట్లు ఏర్పాటు చేయడం, సిమెంట్ కుర్చీల ఏర్పాటు, శౌచాలయాల పునరుద్ధరణతో పాటు నిర్వహణ, ఓవర్‌హెడ్ మూడు సింటెక్స్ ట్యాంకుల ఏర్పాటు అవసరమని తెలిపారు. షబే మెరాజ్‌కు ముందు ఈ పనులన్నీ పూర్తి చేస్తే భక్తులకు సౌకర్యంగా ఉంటుందని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి ఈ వినతిపై సానుకూలంగా స్పందిస్తూ, సంబంధిత అధికారులతో చర్చించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



## మాజీ బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ పోచయ్య యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిజెపి శ్రేణులు

### పోచయ్య యాదవ్ కు బర్త్ డే విషెస్ చెప్పిన గవర్నర్ బండారు దత్తాత్రేయ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 5....బిజెపి సీనియర్ నాయకులు మాజీ స్టేట్ కౌన్సిల్ సభ్యులు పోచయ్య యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకొని మాజీ మేయర్ బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బండ కార్తిక రెడ్డి, రాష్ట్ర నాయకులు బండ చంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా ,మహంకాళి జిల్లా బిజెపి కార్యదర్శి శారద మల్లేష్ పాల్గొని యాదవ్ కు బర్త్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తార్నాక డివిజన్ అధ్యక్షుడు ఉపేందర్ యాదవ్, మాజీ మహంకాళి జిల్లా కార్యవర్గ సభ్యులు బిక్షపతి యాదవ్, మల్లి కంటి వీరన్న, శ్రీనివాస్ చారి, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై. సుబ్బారావు, రామకృష్ణ, చరణ్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపి ఇంకా ఉన్నతమైన పదవులు లభించాలని ఆయురారోగ్యాలతో ముందుకు సాగాలని శుభాకాంక్షలు తెలపడం జరిగింది. .... పోచయ్య యాదవ్ కు మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ బర్త్ డే శుభాకాంక్షలు తెలిపారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండి మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని పేర్కొన్నారు.



## రాజేంద్ర ముదిరాజ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 5 ....మెట్టుగూడ డివిజన్ సి రాజేంద్ర ముదిరాజ్ ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు వెంకటేష్ గౌడ్ , అంబాల రాజేశ్వర్, రాముదర్మ, శ్రీనివాస్, రోషన్, యోగి, తదితరులు పాల్గొన్నారు.



## కాప్రా సర్కిల్ నూతన డీసీ శ్రీహరిని కలిసిన బీఆర్‌టీయూ నాయకులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 5 :కాప్రా సర్కిల్ నూతన డిప్యూటీ కమిషనర్‌గా ఇటీవల పదవి బాధ్యతలు స్వీకరించిన శ్రీహరిని బీఆర్‌టీయూ కాప్రా సర్కిల్ మున్సిపల్ అధ్యక్షులు కురుమన్న మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీసీ శ్రీహరికి పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. కాప్రా సర్కిల్ అభివృద్ధి, మున్సిపల్ కార్మికుల సంక్షమానికి ఆయన కృషి చేయాలని కోరారు.ఈ భేటీలో బీఆర్‌టీయూ నాయకులు, యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.



## పురాతన కట్టడాల పరిరక్షణ మన బాధ్యత

### - సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



కల్వకుర్తి జనవరి 5 వార్త మిర్రర్ ప్రతినిధి:- పురాతన కట్టడాల సంరక్షణతో పాటు ఆధ్యాత్మిక వారసత్వాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. సోమవారం కల్వకుర్తి పట్టణంలోని పురాతన ప్రసిద్ధిగాంచిన గచ్చుబావి శివాలయం, కోనేరును ఆయన సందర్శించారు. ఈ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గత 54 రోజులుగా కొనసాగుతున్న ఆలయ పునరుద్ధరణ పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూౌగచ్చుబావి శివాలయం శిథిలావస్థ నుంచి పునరుద్ధరణతో కొత్త రూపాన్ని సంతరించుకుంటుండటం సంతోషకరమని అన్నారు. ఈ మహత్తర కార్యక్రమంలో తనను భాగస్వామిగా చేస్తున్న అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, ఆలయం మరియు కోనేరి అభివృద్ధికి తన వంతు సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.కల్వకుర్తి గచ్చుబావి శివాలయాన్ని గొప్ప ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు. గత 54 రోజులుగా స్వామి సేవలో భాగంగా పునరుద్ధరణ పనులకు ముందుకొస్తున్న కల్వకుర్తి ప్రజలు, యువత సేవాభావం అభినందనీయమని, అది అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిని శాలువాతో సత్కరించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, గచ్చుబావి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, యువకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అరెస్టు చేసిన వెనిజులా అధ్యక్షుడు మధురో అతని భార్య సిలియా ఫ్లోర్స్ లబు వెంటనే విడుదల చేయాలి: వామపక్ష విద్యార్థి సంఘాలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 5....వెనిజులా దేశంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అంతర్జాతీయ న్యాయ చట్టాలను,దేశ సార్వభౌమాధికారాన్ని ఉల్లంగిస్తూ వైమానిక దాడులకు పాల్పడి వెనిజులా దేశ అధ్యక్షుడు నికోలాస్ మధురో ఆయన భార్య సిలియా ఫ్లోరెస్ లను అత్యంత దుర్మార్గ, చట్టవిరుద్ధ పద్ధతుల్లో అరెస్టు చేయదడాన్ని నిరసిస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో అనే యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ముందు ట్రంప్ కు వ్యతిరేకంగా నిరసన ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ ఎఫ్ ఐ జాతీయ అధ్యక్షుడు ఆదర్శ్ మాట్లాడుతూ వెనుజులాపై అమెరికా సామ్రాజ్యవాద కుట్రలను వారు తీవ్రంగా ఖండించారు. ఆ దేశ ప్రజలచే ప్రజాస్వామ్యంగా ఎన్నికైన దేశాధ్యక్షుడిపై, ఆయన కుటుంబంపై ఇలాంటి బెదిరింపులు, అరెస్టులు చేయడం అంతర్జాతీయ చట్టాలకు, మానవ హక్కులకు, ఐక్యరాజ్య సమితి నియమ, నిబంధనలకు దేశాల సార్వభౌమత్వాలను ఉల్లంగించడమని వారు అన్నారు.వెనిజులా ప్రజల తీర్పుతో ఏర్పడిన ప్రభుత్వాన్ని కూల్చివేయాలనే లక్ష్యంతో అమెరికా సామ్రాజ్యవాదం రాజకీయ, న్యాయ, సైనిక మార్గాల్లో సాగిస్తున్న దాడులేనని వారు విమర్శించారు.ప్రపంచంలో అత్యధిక చమురు నిక్షపాలు కలిగిన దేశం వెనిజులా అని, ఆ నిల్వలను దోచుకోవాలనే నీచ కుట్రలతో, సహజ వనరులపై ఆధిపత్యం కోసం ఒక దేశ నాయకత్వాన్ని నేరస్తులుగా ముద్రవేసి అరెస్టు చేయాలనుకోవడం ఆధునిక వలసవాద దురహంకారానికి ప్రతిరూపమని తెలిపారు.ప్రధానంగా అమెరికా ఆయుధాల వ్యాపారం కోసం ప్రపంచంలో యుద్ధాలను సృష్టిస్తుందన్నారు.ఇవి అధ్యక్షుడు మధురోపై జరిగిన వ్యక్తిగత దాడులు మాత్రమే కాదనీ, ఇవి మొత్తం వెనిజులా ప్రజలపై, వారి స్వాతంత్రంపై హక్కులపై జరిగిన దాడులని పేర్కొన్నారు. ఇలాంటి చర్యలు వెనిజులా ప్రజల పోరాట సంకల్పాన్ని బలహీనపరచలేవనీ, అంతర్జాతీయ సమాజం ఈ దుర్మార్గమైన అరెస్టు లను వెంటనే



ఖండించాలన్నారు. వెనిజులా అంతర్గత వ్యవహారాల్లో జోక్యాన్ని తక్షణమే ఆపాలనీ, ఆ దేశ సార్వభౌమత్వాన్ని, ప్రజాస్వామ్యాన్ని గౌరవించాలని, భారత ప్రభుత్వం కూడా సామ్రాజ్యవాద ఒత్తిళ్లకు లోనుకాకుండా స్వతంత్ర విదేశాంగ విధానాన్ని పాటించాలని డిమాండ్ చేశారు. సామ్రాజ్యవాద దౌర్జన్యానికి వ్యతిరేకంగా నిలిచే వెనిజులా ప్రజల పోరాటానికి సంపూర్ణ సంఘీభావం ప్రకటిస్తుందన్నారు. ప్రజల ఐక్యతతోనే ఈ దుర్మార్గ కుట్రలు ఓడిపోతాయని, అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రపంచ ప్రజల పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్, పిడిఎస్యు (విజృంభణ)రాష్ట్ర కార్యదర్శి అల్లూరి విజయ్, జార్జి రెడ్డి పిడిఎస్యూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ నాగేశ్వరరావు, సుమంత్, పిడిఎస్యు రాష్ట్ర నాయకులు రాకేష్, ఏఐడీఎస్ఓ నాయకులు నితీష్ , ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి గ్యార నరేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు అశోక్, జార్జి రెడ్డి పిడిఎస్యూ నాయకురాలు స్వాతి,లెనిన్ ,ఉప్పల ఉదయ్, అజయ్,కిరణ్,సుమన్, రాజశేఖర్ ,పవన్ ,మధు, వెంకటేష్,రామ్ ,రాఘువ,శివ,పేర్ల రాము , సలీం పాల్గొన్నారు.

## జిల్లా పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ నేత క్యామ మల్లేష్ జన్మదిన వేడుకలు

### కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన భువనగిరి బిఆర్ఎస్ నాయకులు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి: బిఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జి, రాష్ట్ర కుర్మ సంఘం అధ్యక్షులు క్యామా మల్లేష్ జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు, తుక్కాపూర్ సర్పంచ్ జనగాం పాండు ఆధ్వర్యంలో జిల్లా పార్టీ ఆఫీస్ లో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి కేక్ కటింగ్ చేయడం జరిగింది వారు మాట్లాడుతు సిఆర్ నాయకత్వంలో క్యామా మల్లేష్ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం వ్యాప్తంగా చురుంగా తిరుగుతూ ప్రజల మధ్యనే ఉంటున్న నాయకులు బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి క్యామా మల్లేశం అన్నగారు రాబోయ్ రోజులో మంచి పదవులో ఉండాలని భగవంతుడినీ వేడుకున్నారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సందేల సుధాకర్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పుట్ట వీరేష్ యాదవ్, నక్కల చిరంజీవి యాదవ్, మాజీ సర్పంచ్ బొమ్మరపు సురేష్, కశీచనపల్లి నర్సింగ్ రావు, ఉపసర్పంచ్ రాసాల లింగ స్వామి యాదవ్,జనగాం మహేష్,పాశం మహేష్, అహ్మద్,యాకుబ్, పొట్ట సైదులు, సాయి యాదవ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు



## తుర్కపురం గ్రామంలో పారిశుద్ధ్య వారోత్సవాలు

### గాంధీ విగ్రహం వద్ద ప్రజా ప్రతినిధుల శ్రమదానం

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి: భువనగిరి మండలం తుక్కాపురం గ్రామం లో పారిశుద్ధ్య వారోత్సవాల్లో భాగంగా ఈరోజు తుక్కాపురం గాంధీ విగ్రహం వద్ద ప్రజాప్రతినిధులచే శ్రమదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ జనగాం పాండు, ఉపసర్పంచ్ రాసాల లింగస్వామి, వార్డు సభ్యులు రత్నాపురం శ్రీకాంత్, రాసాల శరత్ యాదవ్, వల్లపు సతీష్ యాదవ్, ముంత కిష్టవేణి, రమేష్ యాదవ్, దొమ్మటి భాగ్యలక్ష్మ దేవేందర్, ఎల్లకొండ అలివేల రాజశేఖర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి లోకేష్, ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ పుట్ట వీరేష్ యాదవ్, కొల్లోజు వెంకట్ చారి, పడమటి జైపాల్ రెడ్డి, ముంత సతీష్ యాదవ్, రత్నాపురం పురుషోత్తం, జనగాం మహేష్, రత్నపురం వెంకటేష్, రాసాల రాజు యాదవ్, ఎల్లకొండ నర్సిరెడ్డి, పద్మారెడ్డి గ్రామ ప్రజలు మరియు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొనడం జరిగింది





### చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ దాత గోవర్ధన్ ను సన్మానించి

#### - వి హెచ్ పి, మాల్ టౌన్ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపిన చింతపల్లి నాయకులు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి హైదరాబాద్ ఫిలింనగర్ లోని పల్లపు గోవర్ధన్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, మాల్ పట్టణ కేంద్రంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ దాతగా నిలిచిన పల్లపు గోవర్ధన్ ని ఘనంగా సన్మానించారు, విగ్రహ ఏర్పాటుకు కృషిచేసిన మీకు విశ్వహిందూ పరిషత్, గోడుకొండ్ల వీ.టి నగర్, మాల్ టౌన్ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో సందుపట్ల రాజేష్ సాగర్, పొలగోని బాలరాజు, లక్ష్మణ్ సాగర్, తోకల స్వామి, తదితరులు పాల్గొన్నారు



## చింతపల్లి మండల బిజెపి కార్యకర్తలపై అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలి

### రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావుకు కంప్లైంట్ చేసి చింతపల్లి బిజెపి మండల నాయకులు

చింతపల్లి వార్త మిర్రర్ ప్రతినిధి : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నరపరాజు రామచంద్ర రావుని కలిసిన చింతపల్లి బిజెపి మండల నాయకులు, చింతపల్లి మండల ఎస్సై కార్యకర్తలపై అక్రమ కేసులో ఇరికించిన దానిపై రాష్ట్ర పార్టీ అధ్యక్షుడికి కంప్లైంట్ చేయడం జరిగింది. దీనిపై సమగ్ర విచారణ జరపడానికి దేవరకొండ డిఎస్పి శ్రీనివాసరావుతో రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు చరవాని లో మాట్లాడారు ఈ సందర్భంగా అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని వారు పేర్కొన్నారు కలిసిన వారిలో భారతీయ జనతా పార్టీ నాయకులు సందుపట్ల రాజేష్ సాగర్, పోలగొని బాలరాజు, లక్ష్మణ్ సాగర్, తోకల స్వామి తదితరులు పాల్గొన్నారు



### సంక్రాంతి ముగ్గులు పోటీ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ హమీద్ పటేల్

కొండాపూర్ వార్త మిర్రర్ : కొండాపూర్ డివిజన్, మార్తాండ్ నగర్ కాలనీలో, శ్రీ సిద్ది వినాయక మహిళా కమిటీ వారి ఆధ్వర్యంలో, కవిటి లక్ష్మ, శ్యామ్ దంపతులు ఏర్పాటు చేసిన, సంక్రాంతి ముగ్గులు పోటీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ హాజరయ్యారు. పలువురు మహిళలు వేసిన రకరకాల రంగుల వల్లుల ముగ్గులను కార్పొరేటర్ హమీద్ పటేల్ పరిశీలించారు. కమిటీ వారితో కలసి విజేతను నిర్ణయించారు. ఈ సందర్భంగా ముగ్గులు పోటీలో గెలిచిన పలువురు మహిళలకు కార్పొరేటర్ హమీద్ పటేల్ చేతులు మీదుగా బహుమతులు అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. చక్కటి ఏర్పాట్లు చేసిన శ్రీ సిద్ది వినాయక మహిళా కమిటీ వారికీ, కవిటి లక్ష్మ, శ్యామ్ దంపతులకు కార్పొరేటర్ హమీద్ పటేల్ అభినందనలు తెలియజేశారు. ముగ్గులు పోటీలో మొదటి మూడు బహుమతులు గెలిచిన వారికి శుభాకాంక్షలు తెలియజేసి, పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరు పేరునా అభినందనలు కార్పొరేటర్ హమీద్ పటేల్ తెలియజేశారు. కార్పొరేటర్ హమీద్ పటేల్ తో బాటుగా సీనియర్ నాయకులు శ్రీనివాస్ చౌదరి, కవిటి లక్ష్మ, శ్యామ్, రవి రెడ్డి, గోవింద్, కవిత, భవాని, కౌస్యల, సువర్ణ, శాంతి, ప్రశాంతి, వరలక్ష్మ, సుజాత, అక్షయ, శృతి, భార్గవి, సంతోషి, మౌనిక పలువురు పాల్గొన్నారు.



## తిరుమల శ్రీవారి సేవలో స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : తిరుమల శ్రీవారి ఆలయంలో వైకుంఠ ఏకాదశి ఉత్స వాల సందర్భంగా ఉత్తర ద్వారం గుండా స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వ హించిన స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్, గడ్డం శ్రీధర్ గౌడ్, ఎం. అనిల్ కు మార్ రెడ్డి, శ్రీమంతు వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ భగవంతుడికి స్వయంగా సేవ చే య డం ద్వారా దైవిక అనుభూతి, పాప పరిహారం మరియు సంపూర్ణ భక్తి లభిస్తాయని, తోటి భక్తులకు సహాయం చేయడం ద్వారా మానసిక ప్రశాంతత సంతృప్తి కలుగుతాయని అన్నారు

# సందయ్య మెమోరియల్ ట్రస్ట్ మరియు ఆర్ కే వై ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ....

**విద్యార్థులకు సహాయం చేయడానికి మా ట్రస్ట్ ఎల్లప్పుడూ ముందంజ లో ఉంటుంది.**

**బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి, ట్రస్ట్ సెక్రటరీ, ఫౌండేషన్ చైర్మన్ రవికుమార్ యాదవ్....**

మియాపూర్ వార్త మిర్రర్ : పేద విద్యార్థులు బాగా చదువుకోవాలని లక్ష్యంతో గత కొన్ని సంవత్సరాలుగా సందయ్య మెమోరియల్ ట్రస్ట్ మరియు ఆర్.కే.వై ఫౌండేషన్ ఆధ్వర్యంలో శేర్లింగంపల్లి నియోజకవర్గం లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పదవ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు నిపుణమైన ఉపాధ్యాయుల సలహాలు సూచనలతో ప్రత్యేకంగా తయారు చేయించిన ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ ను ఉచితంగా మియాపూర్ జడ్.పి.హెచ్. హైస్కూల్, మక్తా మహబూద్ పేట్ ఎంపిపి పాఠశాలలో దాదాపు 200 మంది విద్యార్థిని , విద్యార్థులకు అందజేసిన బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే,ఇంఛార్జి, ట్రస్ట్ సెక్రటరీ, ఫౌండేషన్ చైర్మన్ రవికుమార్ యాదవ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మా కుటుంబంలో అందరికీ విద్య అంటే చాలా ఇష్టమని, పేద విద్యార్థులకు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తూనే ఉన్నామని తెలిపారు, మా నాన్నగారు మాజీ శాసన సభ్యులు బిక్షపతి యాదవ్ విద్యారంగంలో ప్రతి ఏటా ప్రభుత్వ పాఠశాలలో ఏదో ఒక కార్యక్రమం తీసుకొని విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలని, వారు ఉన్నత చదువులు చదువుకుని సమాజానికి, వారి యొక్క కుటుంబానికి మంచి పేరు తీసుకొస్తారనే సదుద్దేశంతో ఎప్పుడూ ఆలోచిస్తూనే ఉంటారని, ఆయన వారసుడిగా కొన్ని సంవత్సరాల నుండి నేను ఉచితంగా పదవ తరగతి చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించడం జరుగుతుందని, ఈ స్టడీ



మెటీరియల్ అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే రానున్న పరీక్షలను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేకంగా తయారు చేయించామని, విద్యార్థులు బాగా సద్వినియోగపరచుకుని 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని కోరారు. భవిష్యత్తులో కూడా మరెన్నో కార్యక్రమాలు తీసుకొని ట్రస్టు సేవలు అందిస్తామని తెలిపారు, ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థిని విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి ఆర్థికంగా వెనుకబడిన వారికి కూడా పై చదువుల కోసం మా ట్రస్టు ద్వారా ఆర్థిక సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాలి రెడ్డి ,శ్రీకాంత్, నాయకులు నాగేశ్వర్ గౌడ్, ఆకుల లక్ష్మణ్, మాణిక్ రావు, మనోహర్, రవి గౌడ్, గణేష్ ముదిరాజ్, రాజేష్ గౌడ్, పట్టాభిరామ్, పద్మ, రెడ్డెమ్మ, సురేష్ , శ్రీనివాస్, విజయేందర్, శివరాజ్, రాము, శివారెడ్డి, భాషా శివ, పవన్, నాగులు, మొదలగు వారు పాల్గొన్నారు.



## జనహృదయనేత జీవన్ రెడ్డి కి ఘనంగా జన్మదిన వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 5

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంతోపాటు మండలంలోని తదితర గ్రామాల్లో జనహృదయనేత మాజీ మంత్రి జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా జరిపారు. పట్టణంలోని గాంధీ చౌక్, అంగడి బజార్, కిష్టంపేట, అల్లీపూర్, భూపతిపూర్, మూట పెల్లి, ఇటిక్యాల్, లింగాపూర్, కొత్తపేట్, బోర్నపల్లి గ్రామాల్లో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. మండల కాంగ్రెస్ నాయకులు జగిత్యాల జిల్లా కేంద్రంలోని జీవన్ రెడ్డి ఇంటి వద్ద కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ అధ్యక్షుడు మ్యాకల రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్, పట్టణ మహిళా అధ్యక్షురాలు మమత, యూత్ మండల, పట్టణ అధ్యక్షులు ఏలేటి జలంధర్ రెడ్డి, బత్తిని నాగరాజు, నాయకులు కొయ్యేడి మహిపాల్, బాపురపు నర్సయ్య, ఎద్దండి దివాకర్, షాకీర్, మున్ను, కడకుంట్ల నరేష్, బత్తిని భూమయ్య, కొమ్ముల ఆది రెడ్డి, తలారి రాజేష్, మంద రమేష్, కొత్తపెల్లి గోపాల్, చింతలపల్లి గంగారెడ్డి, మాలోతు ప్రసాద్, అశోక్, రాజారెడ్డి, మోబిన్, మసూద్, షంషీర్, రాకేష్, శివ, రాజీవ్, బోదాసు జలపతి,బొంగోని భూమాగౌడ్, ఆనందం కటకం సాయి, తదితరులు పాల్గొన్నారు.

# జోనల్ కార్యాలయంలో సమీక్ష సమావేశం....

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :

శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ జీ . శ్రీజన ఐ ఏ ఎస్ ,శేరిలింగంపల్లి, కుత్బుల్లాపూర్, కూకట్పల్లి జోన్స్ అడిషనల్ కమిషనర్., మరియు హేమంత్ బోర?డే ఐఏఎస్ జోనల్ కమిషనర్ శేరిలింగంపల్లి , మరియు సూపర్టెండింగ్ ఇంజనీర్, శంకర్, ప్రశాంతి , డిప్యూటీ కమిషనర్ శేరిలింగంపల్లి, శశిరేఖ మియాపూర్ సర్కిల్, కృష్ణ మోహన్ రెడ్డి, నర్సింగ్ సర్కిల్, ప్రదీప్ అమీన్ పూర్ సర్కిల్, సురేష్ పటాన్ చెరువు సర్కిల్ ఉప కమిషనర్లు మరియు ఆల్ ఎగ్జిక్యూటీ ఇంజనీర్స్ ఉంది డిప్యూటీ డైరెక్టర్, వెటర్నరీ ఆఫీసర్ గేమ్స్ ఇన్స్పెక్టర్ మొదలైన అధికారులతో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అడిషనల్ కమిషనర్ జీ . శ్రీజన ఐ.ఏ.ఎస్. మాట్లాడుతూ... అన్ని విభాగల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, సమిష్టి కృషి తో శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అన్ని రంగాలలో అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై చర్చించడం జరిగింది . పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇచారు, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలన్నారు. ప్రజ




లకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు కు కృషి చేయాలని జోనల్ కమిషనర్ హేమంత్ బోర?డే ఐఏఎస్ తెలియచేసారు.



## మల్లాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్యాస్ సిలిండర్ అందజేత

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 5జగిత్యాల జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాల మల్లాపూర్ లో ప్రిన్సిపాల్ బండి సత్యనారాయణ కి వి.వి.రావుపేట నివాసి ఆరేల్లి సంజీవ్ మా కళాశాల పూర్వ విద్యార్థి 2009- 11 బ్యాచ్ _మిస్ట్రీ ల్యాబ్ లో గ్యాస్ సిలిండర్ అవసరం ఉందని తెలుసుకొని ల్యాబ్ లో విద్యార్థిని, విద్యార్థులకు ఎలాంటి లోటు లేకుండా చేయుటకు గాను దాదాపు 4000 రూపాయల విలువగల గ్యాస్ సిలిండర్, దానికి సంబంధించిన పైప్ లైన్ కనెక్షన్ బర్నర్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బండి సత్యనారాయణ, ఆరేల్లి సంజీవ్, అధ్యాపకులు నంచర్ల రాజేష్ తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు- 711, ముద్దం సత్యనారాయణ, వేముల సత్యనారాయణ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్ లో రామ ప్రభు అద్వర్యంలో ముగ్గుల పోటీలు బహుమతుల ప్రదానం..

మియాపూర్ వార్త మిర్రర్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని స్టాలిన్ నగర్ కాలనీలో అట్టేపల్లి రామ ప్రభు (చైర్మన్ ఆఫ్ అట్టేపల్లి చారిటబుల్ ట్రస్ట్) ఆధ్వర్యంలో సంక్రాంతి పండగ సందర్భంగా ముగ్గుల పోటీ నిర్వహించి బహుమతులు అందించారు. మొదటి బహుమతిగా గ్రైండర్, రెండవ బహుమతి రైస్ కుక్కర్, మూడవ బహుమతి డిన్నర్ సెట్, నగదు బహుకరణ.పోటిలో పాల్గొనిన ఆడబిడ్డలందరికీ చీరలు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో స్టాలిన్ నగర్ ఎల్లమ్మ పోచమ్మ ఆలయకమిటీ సభ్యులు భాగ్యమ్మ,విజయ, లతా కాలనీ ఆడబిడ్డల కాలనీ సభ్యులు రాజు, శ్రీను, సంతోష్, సాయిగౌడ్, ప్రసాద్ ఏఆర్ పి టీమ్ సభ్యులు వినీత్,సాయితేజ, అజయ్,సతీష్, కిరణ్,హరినాథ్,సోమేశ్వర్, శివయ్య, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.ప్రగతి ఎన్లేవ్ లో.. నూతన సంవత్సర ఆరంభం, సంక్రాంతి పండుగ శుభ సందర్భంగా ప్రగతి ఎన్క్లేవ్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు అట్టేపల్లి రామ ప్రభు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు అంగరంగ వైభవంగా జరిగాయి తదనంతరం బహుమతులు అందజేశారు. మొదటి బహుమతిగా గ్రైండర్ రెండో బహుమతిగా రైస్ కుక్కర్ మూడో బహుమతిగా డిన్నర్ సెట్ బహుకరించారు.కార్యక్రమంలో పాల్గొనిన ఆడబిడ్డలందరికీ బహుమతులు అందించారు ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు, పిల్లలు కాలనీ పెద్దలు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగాప్రముఖ నాయకులు మువ్వ సత్యనారాయణ,



సమ్మెట ప్రసాద్ ,డి ఎస్ ఆర్_ ప్రసాద్, అన్వర్ షరీఫ్ ,అట్టేపల్లి పురుషోత్తం ,లీలా ప్రసాద్, అసోసియేషన్ సభ్యులు దయాకర్ ఖాజా, స్వామి , వినీత్ చంద్రహాస్, సుమన్,రాములు,వాణి, ప్రసాద్ రామ ప్రభు టీమ్ సభ్యులు సాయితేజ,కిరణ్,అజయ్ సతీష్, వీర రమేష్, యాకయ్య,నగేష్, శ్రవణ్, సోమేశ్వర్,ప్రవీణ్, ప్రశాంత్, హరినాథ్,సతీష్, వరుణ్ పాల్గొన్నారు.



## కొత్తపేట శ్రీ రాజ రాజేశ్వర నాగలయం హుండీ లెక్కింపు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 5 జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కొత్తపేట గ్రామం లో గల శ్రీ రాజ రాజేశ్వర నాగలయం నందు సోమవారం రోజు హుండీలు విప్పి లెక్కింపగా 2,29,993-00 రూపాయలు ఆదాయం వచ్చినది. ఇట్టి హుండీ లెక్కింపు కార్యక్రమం లో జగిత్యాల డివిజన్ పరిశీలకులు రాజమొగిలి, ఈవో ముద్దం విక్రమ్, పూజారి రాజేశ్వర శర్మ, ఆలయ చైర్మన్ దానవేని రాము, సర్పంచులు: మీనుగు రాజగంగు - అంజయ్య, బోదాసు చంద్రశేఖర్, సంగెం కీర్తన రమేష్, ఉప సర్పంచులు: తునికి రంజిత్, బోదాసు రాజేష్, మందుల శ్రీనివాస్, ముద్దం సురేష్, సెక్రటరీ రాజేష్, మాద రమేష్, జీపీఓ దశకుమార్, బోగ మల్లయ్య, చొప్పరి వెంకటేష్, జంగిలి లవన్, నాగిరెడ్డి, సత్యనారాయణ రావు, సత్యనారాయణ, పల్లపు వెంకట్, మ్యుర లక్మి , నార్లే రాములు, చొప్పరి నరేశ్, దేవాదాయ శాఖ సిబ్బంది: శివ కేశవ్, గంగాధర్, రాజేందర్, మూటపల్లి సేవా సమితి సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాల పై ఫిర్యాదు చేసిన స్పందించరు చర్యలు తీసుకోరు..

## చోద్యం చూస్తున్న జిహెచ్ఎంసి అధికారులు....

## తౌట్ రెడ్డి సంతోష్ రెడ్డి......



మియాపూర్ వార్త మిర్రర్ : సర్వే నెంబర్ 44 లో సీజ్ చేసిన బిల్డింగ్స్ పై రెండుసార్లు ప్రజావాణిలో ఫిర్యాదులు ఇచ్చిన జిహెచ్ఎంసి అధికారులు చర్యలు తీసుకుంటలేదని బీ ఆర్ఎస్ నాయకులు తౌట్ రెడ్డి సంతోష్ రెడ్డి మండిపడ్డారు. అక్రమ నిర్మాణాలు జరుగుతున్న దాన్ని పట్టించుకోవడంలేదని ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన ఎలాంటి చలనం లేదని యదేచ్ఛగా కట్టుకుంటూ పోతూ గృహప్రవేశానికి సిద్ధమవుతుంటే చోద్యం చూస్తున్న జిహెచ్ఎంసి అధికారులను కోర్టులో కేసులు వేసిన ఎలాంటి భయం లేకుండా బిల్డర్స్ జిహెచ్ఎంసి అధికారులను మేనేజ్ చేసాము మా బిల్లింగ్ లకు ఎలాంటి డోకా లేదు మేము ప్రజా ప్రతినిధులకు,అధికార యంత్రాంగం కు ముడుపులు ఇచ్చి మేనేజ్ చేసామని మాకు ఎలాంటి ఇబ్బంది లేదని నిర్భయంగా చెబుతూ బిల్డింగులు కడుతున్నారు. అధికారులు వాళ్లకు అమ్ముడుపోయిన మాట నిజం కాకపోతే తక్షణమే క్రిమినల్ చర్యలు తీసుకోవాలని జిహెచ్ఎంసి అధికారులను డిమాండ్ చేస్తూ అధికారుల మీద సామాన్య ప్రజలకి నమ్మకం కలిగే విధంగా చూడాలని తెలియజేస్తూ తక్షణమే అక్రమ నిర్మాణాలను ఆపి వారి పైన క్రిమినల్ కేసులు బుక్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు టి సంతోష్ రెడ్డి తెలిపారు.



## రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైన పుల్లెంల పాఠశాల విద్యార్థులకు సన్మానం

**విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నతులుగా ఎదగాలి- గ్రామ సర్పంచ్ వెంకన్న**

నల్గొండ వార్త మిర్రర్ ప్రతినిధి

నల్లగొండలో జరిగిన జిల్లా స్థాయి పర్యావరణ ప్రాజెక్టుల ప్రదర్శనలో పుల్లెంల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైన విద్యార్థులను గ్రామ సర్పంచ్ ముక్కామల వెంకన్న ,ఉప సర్పంచ్ ఉష, వార్డు మెంబర్ భూతరాజు బాలరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ సైక్రటరీ ,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో విద్యార్థులను ఘనంగా సన్మానించారు, విద్యార్థులు విద్యలో మంచిగా రాణించాలి రేపటి మన భవిష్యత్తుకు విద్య ప్రధానమైన ఆయుధమని విద్యార్థులకు తెలియజేశారు అదేవిధంగా మీరు భవిష్యత్తులో ఎలాంటి విజయాలు మరెన్నో అవరోదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు 7 8 తేదీలలో కామారెడ్డిలో జరిగే వైజ్ఞాని ప్రదర్శనలో విజయం సాధించి రావాలని గ్రామ ప్రజలు తెలిపారు



## డ్రైనేజ్ సమస్యపై శాశ్వత పరిష్కారానికి వెంటనే స్పందించిన అధికారులు

## కాంగ్రెస్ పార్టీ నాయకులు నవారు మల్లారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 05 : మహేశ్వరం నియోజకవర్గం అల్మాస్గూడ గ్రామ పరిధి, వైస్సార్ పార్క్ అంబెడ్కర్ చౌరస్తా నుండి కోమటి కుంట చెరువు వరకు పెద్ద డ్రైనేజి పైప్ లైన్ కోసం దాదాపు 25 లక్షల రూపాయల మున్సిపల్ నిధులు మంజూరు చేసి గత నెల రోజుల క్రితం పనులు మొదలు పెట్టి వివిధ కారణాల వల్ల డ్రైనేజి పనులు మధ్యలో ఆపేయటంతో స్థానిక కాలనీల ప్రజలు , వాహన దారులు తీవ్ర ఇక్కట్ల పాలవుతున్నారు. ఈ సమస్యని బడంగ్ పేట్ సర్కిల్ అధికారుల దృష్టికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవారు మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కాలనీ వాసులతో కలసి సోమవారం సర్కిల్ ఏఈ హరీష్ వర్క్ ఇన్స్పెక్టర్ వినయ్ దృష్టికి తీస్కుళ్లటం జరిగింది. వెంటనే స్పందించిన అధికారు మాతో పాటు వచ్చి డ్రైనేజి సమస్య తీవ్రతని చూసి వెంటనే సంబంధిత కాంట్రాక్టర్ ని పిలిపించి పనులు ప్రారంభించటం జరిగింది.ఈ డ్రైనేజి మరమ్మత్తుల పనులు మధ్యలో ఆపకుండా పూర్తి చేసి సమస్యని శాశ్వతంగా పరిష్కరించాలని అధికారులని కోరటం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి దిండు శ్రీను గౌడ్ చంద్రం చంటి జగన్ లక్ష్మయ్య గౌడ్ షైన్ వర్గీస్ నరేష్ చారి సునీల్ రామలింగం తదితరులున్నారు .



## ఏపీ కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్‌కి ఘన సన్మానం చేసిన డి ఎస్ ఆర్_ ప్రసాద్, లీలప్రసాద్‌లు

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : ఆంధ్రప్రదేశ్ కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన అడుసుమిల్లి శ్రీనివాస రావు ని కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్_ ప్రసాద్, లీల ప్రసాద్ లు మర్యాదపూర్వకంగా కలసి శాలువాలతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్_ ప్రసాద్ మరియు మియాపూర్ డివిజన్ డి ఎస్ ఆర్_ ప్రసాద్ టీమ్ సభ్యులు భాష, రవి, సురేందర్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, వెంకట్రావు, ఎం ఆర్_ చౌదరి, దొప్పలపూడి వినోద్ చౌదరి, శ్రీను, శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, తులసి, పవన్, బాలు, చిన్న, బొజ్జ రవికుమార్, సతీష్, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ (నాని), పవన్, అభిజిత్, రాము తదితరులు పాల్గొన్నారు.



## పాత వార్డు ప్రకారం కాకుండా కొత్తగా వార్డుల విభజన చేపట్టాలి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 5 : పాత వార్డుల్లో హౌస్ నెంబర్ ప్రకారంగా వార్డు ఓటర్ జాబితాలో ఒక వార్డు నుండి మరోవార్డులోకి ఓటర్లు వెళ్లారని రహదారి, కాలనీలను పరిగణలోకి తీసుకొని కొత్తగా వార్డుల విభజన చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ మనోహర్ కు వివిద పార్టీల ప్రతినిధులు సోమవారం వినతి పత్రాన్ని అందించారు. ఇంటి నెంబర్ ను పరిగణంలోకి కాకుండా ఒక కాలనీని యూనిట్ గా చేసుకొని వార్డులను విభజిస్తే పాలనపరంగా అభివృద్ధి పరంగా సులువుగా ఉంటుందన్నారు. ఇంటి నెంబరు ఒకచోట ఉండి మరో వార్డులో ఓటర్లుగా నమోదయ్యాలని ఇంటి నెంబర్లతో కాకుండా జగిత్యాల్ మున్సిపాలిటీ కాలనీలను యూనిట్ గా చేసుకుని 12 వార్డులకు సరిపడా ఓటరు ముసాయిదా జాబితాను తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు మ్యాకల రమేష్,కల్లెడ ధర్మపురి, కొయ్యేడి మహిపాల్, రామ్మూర్తి, మున్ను, షాకీర్, పొన్నం శ్రీకాంత్, కడుకుంట్ల నరేష్, రాజీవ్, నాగరాజు, రాజారెడ్డి, శివ, కటకం సాయి, తదితరులు పాల్గొన్నారు.



## ఉప్పల ట్రస్టు ద్వారా గుడి నిర్మాణానికి ఆర్థిక సహాయం

కల్వకుర్తి జనవరి 5 వార్త మిర్రర్ ప్రతినిధి:-తలకొండపల్లి మండలం గడ్డమిది తండా గ్రామ పంచాయితీ పరిధిలోని అర్లకుంట తండాలో నిర్మాణంలో ఉన్న ఆంజనేయస్వామి గుడికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.45,000 విరాళంగా అందజేశారు.తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తన చారిటబుల్ ట్రస్ట్ ద్వారా, తన ఇద్దరు కుమారులు అఖిల్ మరియు అనిల్ చేతుల మీదుగా రూ.45,000 విలువైన చెక్కును అర్లకుంట మాజీ సర్పంచ్ ఈశ్వర్ నాయక్ కు అందజేశారు.ఈ కార్యక్రమంలో భీమ్లాల్, దశరథ నాయక్, శ్రీరామ్, కిషోర్ నాయక్, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ భూముల పై ఆర్టిఐ దరఖాస్తు

### - ఎమ్మార్వోకి వినతి పత్రం అందజేసిన సందీప్ కుమార్

కల్వకుర్తి జనవరి 5 వార్త మిర్రర్ ప్రతినిధి:- ఊర్కొండ మండల పరిధిలో ఉన్న ప్రభుత్వ భూముల వివరాలను వెల్లడించాలంటూ గ్రామానికి చెందిన సందీప్ కుమార్ సమాచార హక్కు చట్టంఉ2005 కింద మండల రెవెన్యూ కార్యాలయానికి దరఖాస్తు సమర్పించారు. మండల పరిధిలో ఉన్న ప్రభుత్వ భూముల సర్వే నంబర్లు, విస్తీర్ణం, భూముల వినియోగం (పోరంబోకు, చెరువు, స్మశాన వాటిక, కాలువ, రోడ్డు, పాఠశాల వివరాలు, అలాగే రెవెన్యూ రికార్డుల్లో అవి ఎలా నమోదు అయ్యాయనే వివరాలను ఇవ్వాలని ఆయన కోరారు. అదేవిధంగా పహాణి, 1-దీ, =ా= రికార్డుల ప్రతులను కూడా అందజేయాలని పేర్కొన్నారు .ప్రభుత్వ భూముల పై ఆక్రమణలు ఉన్నాయా ఉంటే ఆక్రమణదారుల వివరాలు, ఆక్రమించిన విస్తీర్ణం, ఇప్పటివరకు తీసుకున్న చర్యల వివరాలను వెల్లడించాలని కోరారు. గత ఐదు సంవత్సరాలలో ప్రభుత్వ భూముల ఆక్రమణల పై వచ్చిన ఫిర్యాదుల సంఖ్య, వాటి పై అధికారులు చేపట్టిన చర్యల పై కూడా సమాచారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ భూముల సంరక్షణకు బాధ్యులైన అధికారుల వివరాలను కూడా వెల్లడించాలంటూ దరఖాస్తులో పేర్కొన్నారు.



## పారిశుధ్య కార్మికులకు సబ్బులు, సర్ఫ్, తల నూనె పంపిణి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 5

పారిశుధ్య కార్మికుల ఆరోగ్యం ను వారు గ్రామానికి చేస్తున్న సేవను దృష్టిలో పెట్టుకుని వారికి ఇక నుండి మైతాపూర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో దాతల సహకారంతో ప్రతినెల 3 స్నానపు సబ్బులు, 4 బట్టల సబ్బులు, అరకిలో సర్ఫ్, ఒక 100 ఎంఎల్ కొబ్బరినూనె సీసా ను సోమవారం రోజు గ్రామ పంచాయతీ వద్ద గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి మరియు వార్డ్ సభ్యుల చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమం రాబోయే 5 సంవత్సరాల పాటు నిర్విరామంగా కొనసాగుతుంది.. త్వరలో వారికి 2 లక్షల వ్యక్తిగత ప్రమాద బీమా కూడా చేపిస్తాం అని తెలుపుతున్నాము. మొదటి నెల ఈ కార్యక్రమకు సహకరించిన దాత గాలి రాజు (సివిల్ ఇంజనీర్)కు ఈ సందర్భంగా ధన్యవాదములు తెలిపారు.



## కొత్తపేటలో రైతులకు ఆయిల్ పామ్ పంటపై అవగాహన సదస్సు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 5

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని కొత్తపేట గ్రామం నందు ఉద్యాన, వ్యవసాయ శాఖ, లోహియా ఎడిబుల్ ఆయిల్స్ కంపెనీ ఆధ్వర్యలో రైతులకు ఆయిల్ పామ్ పంటపై అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల ఉద్యాన విస్తరణ అధికారి బి. రాజేష్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ మొక్క నాటిన 3 సంవత్సరాల నుండి దిగుబడి ప్రారంభమై 30 సంవత్సరాల వరకు కొనసాగునని తెలిపారు. మొక్కలను 90% సబ్సిడీ పై 20 రూ/- లకే ఇస్తున్నామని, డ్రిప్ పై 80%-100% సబ్సిడీ అందిస్తున్నామని, ప్రతి ఎకరానికి 4200/- సంవత్సరానికి చొప్పున 4 సంవత్సరాల వరకు నిర్వహణ ఖర్చులు చెల్లిస్తున్నామని, జిల్లాలో ఇప్పటివరకు 5000 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటలు ఉన్నాయని, వరి పంటతో పోలిస్తే అకాల వర్షాలు, వడగళ్ళ వానలవల్ల నష్టం ఉండదని, కోతుల బెడద ఉండదని,1993 ఆయిల్ పామ్ చట్టం ప్రకారం గెలలను ప్రభుత్వం నిర్ధారించిన రేట్ కు కంపెనీ కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారిని సౌందర్య గ్రామ సర్పంచ్ రైతులు పాల్గొన్నారు.

# భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల అఖిల భారత స్థాయి ముగింపు ఉత్సవాలను జయప్రదం చేయండి.

### పాలమాకుల జంగయ్య.




మాదాపూర్ వార్త మిర్రర్ : జనవరి 18 ఖమ్మంలో జరిగే..100 సంవత్సరాల శత జయంతి ఉత్సవాల ముగింపు సభను విజయవంతం చేయాలని. జీపు జాతను మాదాపూర్ అయ్యప్ప సొసైటీ లో. పార్టీ జెండా ఆవిష్కరణ చేసి. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పూలే గారికి పూల మాలలు వేసి జెండా ఊపి.ప్రారంభించిన.జాతీయ కౌన్సిల్ సభ్యులు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య గారు మాట్లాడుతూ.. భారత గడ్డపై సిపిఐ పార్టీ 100 సంవత్సరాలు.. 1925 డిసెంబర్ 20 ఆవిర్భావించి శత వసంతాల పార్టీ ఆవిర్భవించి కాన్పూర్ లో 2024 డిసెంబర్ 26న ప్రారంభమై దేశవ్యాప్తంగా ఉత్సవాలు ఉత్సాహపూరితంగా జరుగుతున్నాయి బ్రిటిష్ వారి నుండి మన దేశ విముక్తి కొరకు రాజి లేని పోరాటాలు చేస్తుంది అని పార్టీపై నిషేధం విధించారు కాన్పూర్ కేశవార్ తదితర కుట్ర కేసులు పెట్టి నాయకులను జైల్లో నిర్బంధించారు అయినప్పటికీ కార్మిక విద్యార్థి యువజన రైతు మహిళా తదితర ప్రజాసంఘాల నిర్మించి వెట్టిచాకిరి విముక్తి కొరకు కార్మికుల కర్షకుల దోపిడీ నుండి విముక్తి చేయడానికి రాజి లేని పోరాటాలు సిపిఐ నిర్వహించింది అని అన్నారు.. శేర్లింగంపల్లి నియోజకవర్గం నుండి అత్యధిక సంఖ్యలో ప్రజలు కమ్యూనిస్టు నాయకులు ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు తరలి రావాలని పిలుపునిచ్చారు.. జీపు జాత మాదాపూర్ అయ్యప్ప సొసైటీలో ప్రారంభమై. కొత్తగూడా కొండాపూర్ సిఆర్ ఫౌండేషన్. ఆల్విన్. మక్త. చందానగర్ ఎన్టీఆర్ నగర్ గోపనపల్లి.తాండ. కాజాగూడ.. టెలికం నగర్ లో జీపు జాత ముగిసింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షతన కే చందు యాదవ్ శేరిలింగంపల్లి నియోజకవర్గం కార్యదర్శి వహించారు. ఈ కార్యక్రమంలో. సిపిఐ తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులు కే రామస్వామి. రాష్ట్ర సమితి సభ్యులు టి రామకృష్ణ.. జిల్లా సమితి సభ్యులు కే సుధాకర్. టి వరలక్ష్మ. తుపాకుల రాములు. ఏఐటిసి మండల అధ్యక్షులు. ఎస్ నరసమ్మ.. ఎస్ కొండలయ్య డిహెచ్పిఎస్ మండల కార్యదర్శి. లింగంపల్లి సిపిఐ పార్టీ సహాయ కార్యదర్శులు జెట్టి శ్రీనివాస్ ఎం వెంకటేష్. ఏఐఎస్ఎఫ్. టీ నితీష్. తేజ. మండల కార్యవర్గ సభ్యులు బి నారాయణ. భాస్కరు. ప్రజానాట్యమండలి కళాకారులు. రామస్వామి. ఎస్ వాసు. నాగర్ కర్నూల్ జిల్లా ప్రజానాట్య మండలి కళాకారులు. టెలికాంనగర్ కార్యదర్శి కృష్ణ. బంగారి తదితరులు పాల్గొన్నారు

# జిహెచ్ఎంసి , జడ్పిటిసి , ఎంపీటీసీ లకు సిద్ధం కావాలి: కే ఎల్ ఆర్

### --నూతన సర్పంచులు ప్రజలకు సేవకులుగా ఉండాలి

### -బరిలో ఉండే నాయకులు పేర్లు ఇవ్వాలని సూచన



వార్త మిర్రర్ రంగారెడ్డి ప్రతినిధి జనవరి 05 : జిహెచ్ఎంసి , జడ్పిటిసి , ఎంపీటీసీ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మరెడ్డి తెలిపారు జిహెచ్ఎంసి లో కలిసిన డివిజన్లు, మహేశ్వరం, కందుకూరు మండలాల్లో జడ్పిటిసి , ఎంపీటీసీ లకు బరిలో నిలిచే నాయకులు తమ పేర్లను తుక్కుగూడ కార్యాలయంలో ఇవ్వాలని కోరారు.సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన నాయకులు తమ గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయాలని_ ఎల్ ఆర్ సూచించారు. వచ్చే ఎన్నికల్లో నిలబడే అభ్యర్థుల విజయంలో సర్పంచులదే కీలక పాత్ర ఉంటుందన్నారు. కొత్త ఏడాది సందర్భంగా కలిసిన నాయకులతో ప్రత్యేకంగా చర్చించారు. రిజర్వేషన్ల ప్రకారం బీసీ, ఎస్సీ , ఎస్టీ, జనరల్ అభ్యర్థులు పేర్లు ఇవ్వాలని లక్ష్మరెడ్డి సూచించారు. ఎన్నికల్లో పని చేసే యువకులు, పార్టీ నేతలను ఇన్చార్జులుగా పంపిస్తామని అన్ని ఎన్నికల్లో విజయం సాధించే నాయకులను ఎంపిక చేయాలని మండల, డివిజన్ లీడర్లకు_ ఎల్ ఆర్ సూచించారు.ఈ కార్యక్రమంలో నూతన సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, మహిళ నాయకురాళ్లు,ఎస్సీ,ఎస్టీ, బీసీనేతలు పాల్గొన్నారు.

# సంక్రాంతి పండుగ ముందే అపశృతి

### బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి





వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 05 :

మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట జీహెచ్ఎంసీ పరిధి ప్రశాంత్ నగర్ ఫేజ్ఉ1లో సంక్రాంతి పండుగ సందర్భంగా చోటు చేసుకున్న అపశృతి స్థానికులను కలచివేసింది. రాజులూరి గ్రామానికి చెందిన గణేష్ (వయస్సు 15 సంవత్సరాలు) అనే బాలుడు తన మేనత్త ఇంటికి వచ్చిన సందర్భంగా గాలిపటం ఎగరేస్తుండగా, అది హై టెన్షన్ విద్యుత్ వైర్లకు చిక్కుకుంది. గాలిపటాన్ని తీసేందుకు ప్రయత్నించిన సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై, శరీరంపై తీవ్ర గాయాలు కాగా మంటలు అంటుకున్నాయి.తక్షణమే బాధితుడిని ప్రథమ చికిత్స నిమిత్తం ఉస్మానియా జనరల్ హాస్పిటల్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి బాధితుడి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్‌తో మాట్లాడి, బాధితుడికి నాణ్యమైన వైద్యం అందించాలని సూచించారు. గణేష్ త్వరగా కోలుకొని సాధారణ జీవన ప్రవంతిలోకి రావాలని ఆకాంక్షస్తూ, బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ విజయ్ దిండు భూపేష్ గౌడ్ ఆర్కల కామేష్ రెడ్డి మా దారి రమేష్ బొక్క రాజేందర్ రెడ్డి అవినాష్ తో పాటు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల ఓటరు జాబితా పై ఫిర్యాదులను పరిశీలించి చర్యలు చేపడతాం

### మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్



మిర్యాలగూడ జనవరి 5:-( వార్త మిర్రర్)ఓటర్ జాబితాపై అభ్యంతరాలు ఉంటే స్వీకరించి ఎన్నికల కమిషన్ సూచనల మేరకు సవరించడం జరుగుతుందని మునిసిపల్ కమిషనర్ ఘనవేణి శ్రీనివాస్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికల ముసాయిదా ఓటర్ల జాబితాపై వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సోమవారం మున్సిపల్ కార్యాలయం స్పెషల్ ఆఫీసర్ ఛాంబర్లో సమావేశం నిర్వహించారు. ఆయా పార్టీల నాయకులు ముసాయిదా జాబితాలో ఉన్న వివిధ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం వరకు 108 అభ్యంతరాలు వచ్చాయని. వాటిని రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనల మేరకు సవరిస్తామన్నారు. 20 సమస్యలు పరిష్కరించడం జరిగిందని చెప్పారు. జీవో 367 ప్రకారం వార్డుల సరిహద్దులను పరిగణంలోకి తీసుకొని ఓటర్లను ఆయా వార్డులలో సర్దుబాటు చేస్తామని తెలిపారు. ఎన్నికల కమిషన్ ఇచ్చిన మాస్టర్ డేటా ప్రకారం ముసాయిదా ప్రకటించడం జరిగిందన్నారు. ఓటర్లు అపోహలను నమ్మవద్దని సూచించారు. రెవిన్యూ. మున్సిపల్ సిబ్బందితో ఒక కమిటీని ఏర్పాటు చేసి ఫిర్యాదులను సమగ్రంగా పరిశీలించేందుకు చర్యలు చేపడతామన్నారు. అక్టోబర్ 10, 2025 అనంతరం ఎన్నికల సంఘం నిర్దేశించిన ప్రకారం కొత్త ఓటర్లను చేర్చుకునే అవకాశం లేదన్నారు. 48 వార్డుల్లో 144 పోలింగ్ బూతులు ఉన్నాయని. 800 మంది ఓటర్లు ఒక బూతు ఉండేలా చూస్తామన్నారు. ముఖ్యంగా 39 వార్డు, ఓట్లు 24 వార్డులో వచ్చాయని దరఖాస్తులు వచ్చాయన్నారు. వాటిని పరిశీలించి మార్పులు చేపడతామన్నారు. సమావేశంలో మేనేజర్, రెవెన్యూ ఆఫీసర్ జి.జ్ఞానేశ్వరి. టిపిఎస్ అంజయ్య, ఎఎస్ఐ సయ్యద్ గఫ్ఫార్, మాస్టర్ ట్రైనర్స్ బాలునాయక్. గుడిపాట కోటయ్య, శంకర్. మెప్మా టిఎంసి బక్కయ్య తదితరులు పాల్గొన్నారు



## న్యాయమూర్తులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బార్ అసోసియేషన్

మిర్యాలగూడ , జనవరి 5:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణ కోర్టు సముదాయం లోని ఐదవ అదనపు జిల్లా జడ్జి_వి.చంద్రశేఖర రావు, సీనియర్ సివిల్ జడ్జ్ ప్రమీల జైన్ లకు సోమవారం మిర్యాలగూడ బార్ అసోసియేషన్ సభ్యులు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో మిర్యాలగూడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు నేతి సత్యనారాయణ,జనరల్ సెక్రటరీ అలుగుబెల్లి భూపతిరెడ్డి, కోశాధికారి గొడ్డటి సాయికుమార్ యాదవ్, కొంక వెంకన్న, స్వరాజ్యం, ధూపాటి మట్టయ్య, రాయారపు భాస్కర్, ఉమాశంకర్, బాలునాయక్ న్యాయవాదులు ఉన్నారు.



## కట్కాపూర్ లో ఘనంగా హనుమాన్ 21 వార్షికోత్సవం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 5

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కట్కాపూర్ గ్రామంలో హనుమాన్ 21 వార్షికోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి గ్రామస్తులు, భక్తులు తండోపతండాలుగా వచ్చి అంజనేయ స్వామికి పూజలు, అభిషేకాలు చేయడం జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.